# MEMORIAL HERMANN SURGICAL HOSPITAL KINGWOOD
## పాలసీ

**పాలసీ శీర్షిక:** ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పాలసీ

**ముద్రించిన తేదీ:** 02/11/2019
**వర్షన్:** 3

---

## పాలసీ ఉద్దేశ్యం:

సముదాయంలో లోపల Memorial Hermann Surgical Hospital Kingwood (“MHSHK”) సేవలు అందించే వారికి ఆర్థిక సహాయాన్ని గుర్తించడం మరియు అందజేయడం కోసం ఒక వ్యవస్థీకృత విధానాన్ని ముందుకు తీసుకురావడం ఈ ఫైనాన్సియల్ అసిస్టెన్స్ పాలసీ (“FAP”) యొక్క ఉద్దేశం.

MHSHK అనేది Memorial Hermann Health System (MHHS) యొక్క అనుబంధ సంస్థ, ఇది MHHS యొక్క మాఫీ ప్రయోజనాన్ని అమలు చేయడానికి పని చేస్తుంది. హారిస్, మాంట్గమరీ, ఫోర్ట్ బెండ్ (Harris, Montgomery, Fort Bend) మరియు ఆ చుట్టు ప్రక్కలగల కౌంటీల ఆరోగ్య సంరక్షణ కోసం పనిచేసే స్టేట్-లైసెన్స్డ్ హాస్పిటల్స్ యొక్క ఇంటర్నల్ రెవెన్యూ కోడ్ § 501(c)(3) ను MHHS నిర్వహిస్తుంది. రోగి చెల్లించే సామర్థ్యంతో సంబంధం లేకుండా అత్యవసర మరియు వైద్యపరమైన సేవలు అవసరం ఉన్నవారికి వివక్ష లేకుండా బీమా చేయని మరియు తగినంత బీమా లేని వ్యక్తులకు ఆర్థిక సహాయం రూపంలో సంఘం ప్రయోజనాలను అందించడం కొరకు MHSHK కట్టుబడి ఉంది.

## పరిధి:

ఈ FAP, MHHS యొక్క మాఫీ ప్రయోజనాన్ని అమలు చేయడానికి పనిచేసే ఒక స్టేట్-లైసెన్స్డ్ హాస్పిటల్ అయిన Memorial Hermann Surgical Hospital Kingwood కి వర్తిస్తుంది.

## పాలసీ ప్రకటన:

1. MHSHK యొక్క దయాభావం మరియు నాయకత్వం యొక్క విలువలకు అనుగుణంగా ఇది అవసరంలో ఉన్న రోగులకు ఆర్థిక సహాయం అందించే MHSHK యొక్క పాలసీ. అంతేకాకుండా MHSHK ద్వారా అందించబడే అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సంరక్షణ కొరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడే ఫ్రేమ్‌వర్కును అందించడం ఈ FAP యొక్క ఉద్దేశ్యం.

2. అందించబడే సేవల కోసం పూర్తిగా చెల్లించలేని వ్యక్తులకు MHSHK ఆర్థిక సహాయాన్ని అందించగల నిర్దిష్ట ప్రమాణాలు మరియు దరఖాస్తు ప్రక్రియను ఈ FAP గుర్తిస్తుంది.

3. MHSHK ద్వారా అందించబడే అన్ని రకాల అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సంరక్షణకు ఈ FAP వర్తిస్తుంది. ఈ FAP ఆసుపత్రి బయట వైద్య సేవలందించే వారివారికి కట్టుబడి ఉండదు, అలాగే వైద్యుల సేవలకు వర్తించదు. ఈ FAPలో భాగంగా వర్తించబడే సేవలను అందించే ఆసుపత్రిలోని అత్యవసరమైన లేదా ఇతర వైద్యపరమైన అవసరమైన సంరక్షణ అందించే ప్రదాతల జాబితా మరియు ఈ FAPలో వర్తించబడని సేవలను అందించే ప్రదాతల జాబితాను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: [http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/.](http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/) అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో అభ్యర్థనపై ఉచిత పేపర్ కాపీలు కూడా అందించబడతాయి. మెయిల్ లేదా (281) 312-4012 లేదా 281-312-4000, ఆప్షన్ 5 కాల్ చేయడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలు కూడా అందుబాటులో ఉంటాయి.

4. ఆర్థిక సహాయం యొక్క రాయితీ ఏమైనా ఉంటే ఆ మొత్తాన్ని లెక్కించడంలో MHSHK ద్వారా ఉపయోగించబడే ప్రమాణాలు, MHSHK సేవలందించే సంఘంలో ఈ FAP గురించి విస్తృతంగా ప్రచారం చేయడానికి MHSHK తీసుకునే చర్యలు, ఆర్థిక సహాయం అర్హతను నిర్ధారించడానికి MHSHFC ఉపయోగించే ప్రక్రియ, అలాగే ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియను FAP వివరిస్తుంది. చెల్లింపు చేయని సందర్భంలో MHSHK తీసుకునే చర్యల గురించి MHSHK బిల్లింగ్ మరియు సేకరణల విధానం అనే ప్రత్యేక పాలసీలో వివరించబడింది. ఈ పాలసీని క్రింది MHSHK వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు: [http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/](http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/) లేదా అత్యవసర పరిస్థితి విభాగం మరియు హాస్పిటల్ రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఉచిత పేపర్ కాపీ అందించబడుతుంది. మెయిల్ లేదా (281) 312-4012 లేదా 281-312-4000, ఆప్షన్ 5 కాల్ చేయడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలు అందుబాటులో ఉంటాయి..

5. ఆర్థిక సహాయం కొరకు అర్హత పొందడానికి అవసరమైన ఏవైనా కావలసిన మద్దతు డాక్యుమెంటేషన్‌తో సహా రోగులు ఆర్థిక సహాయం దరఖాస్తు ఫారమ్‌ను పూరించి, సమర్పించాలి. మీరు ఆర్థిక సహాయం అభ్యర్థించిన సర్వీసుల కొరకు పంపిన మొదటి బిల్లింగ్ స్టేట్‌మెంట్ యొక్క తేదీ తర్వాత 240 రోజులు మించకముందు ఆర్థిక సహాయం దరఖాస్తులు పంపాలి. ప్రొసీజర్ విభాగం 9 లో వివరించిన విధంగా మినహాయింపులు మంజూరు చేయబడవచ్చు. ఈ FAPలోని ఏవి కూడా ప్రస్తుతం అమలులో ఉన్న లేక భవిష్యత్తులో అమలులోకి వచ్చే ఫెడరల్, స్టేట్ లేక స్థానిక చట్టాలు లేక నిబంధనల కంటే అధిక ప్రాధాన్యత కలిగి ఉండవు.

6. వర్తించే ఆర్థిక సహాయం రాయితీ వర్తింపజేసిన తర్వాత బాకీ ఉన్న మొత్తం కన్నా రోగి ఎక్కువగా చెల్లిస్తే అది అన్ని అర్హత గల సంరక్షణ ఘటనలకు తిరిగి ఇవ్వబడుతుంది.

7. FAP అర్హతను నిర్ణయించడానికి MHSHK సహేతుకమైన ప్రయత్నాలను చేసిందో లేదో నిర్ణయించడానికి తుది అధికారం MHSHK రోగి వ్యాపార ఆఫీసు కలిగి ఉంటుంది. ఈ FAP, తన దయాగుణం మరియు సంరక్షణ విలువలకు అనుగుణంగా MHSHK సంఘానికి ప్రయోజనం అందించడానికి ఉద్దేశించబడింది. ఈ FAP ఉన్నంత మాత్రాన ఏ నిర్దిష్ట రోగికి ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు కాదు, అలాగే ఎలాంటి ఒప్పందపరమైన హక్కులను లేదా బాధ్యతలను కల్పించదు. ఈ FAP భవిష్యత్తులో MHSHK ద్వారా సవరించబడవచ్చు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు లేదా వారు నియమించిన వ్యక్తుల స్వంత అభీష్టానుసారం .

8. ఇందులో పేర్కొనబడిన పాలసీలు మరియు విధానాలు, టెక్సాస్ రాష్ట్ర నిబంధనలు మరియు I.R.C § 501(r) మరియు సంబంధిత మార్గదర్శకత్వాన్ని పాటించడానికి ఉద్దేశించబడినవి.

<u>షరతులు మరియు నిర్వచనములు:</u>

1. *దరఖాస్తు*: అంటే రోగి పూర్తి చేయాల్సిన ఆర్థిక సహాయం .

2. *దరఖాస్తు చేసే వ్యవధి*: దరఖాస్తు చేసే వ్యవధిలో, ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తును MHSHK స్వీకరిస్తుంది మరియు ప్రాసెస్ చేస్తుంది. వ్యక్తికి సంరక్షణ అందించిన తేదీన దరఖాస్తు వ్యవధి ప్రారంభం అవుతుంది మరియు సంరక్షణ కొరకు మొదటి బిల్లింగ్ స్టేట్మెంట్ యొక్క తేదీ తర్వాత 240 వ రోజున ముగుస్తుంది.

3. *అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ (AGB)*: ఆర్థిక సహాయం పొందడానికి అర్హత ఉన్న రోగులకు అత్యవసరం లేదా ఇతర అవసరమైన వైద్య సంరక్షణ కొరకు బీమా గల రోగులకు సాధారణంగా బిల్ చేయబడే మొత్తాల (AGB) కంటే ఎక్కువ ఛార్జీ విధించబడదు.

    a. MHSHK యొక్క AGB శాతం "లుక్-బ్యాక్" పద్ధతిని ఉపయోగించి లెక్కించబడుతుంది, ఇది అనుమతించబడిన సర్వీస్ చెల్లింపు కొరకు మెడికేర్ ఫీజు యొక్క మొత్తాన్ని మునుపటి 12-నెలల వ్యవధికి క్లెయిమ్ చేసిన మొత్తం స్థూల చార్జీలతో భాగించగా వచ్చే మొత్తానికి సమానము. రోగులకు AGB కన్నా ఎక్కువగా చార్జి చేయబడలేదని నిర్ధారించడానికి ఆర్థిక సహాయానికి అర్హత గల రోగులకు అందించే రాయితీలు AGB శాతం పరిమితులకు ప్రతిగా సమీక్షించబడతాయి.

    b. AGB శాతాలు ఎగ్జిబిట్ A లో పొందవచ్చు - FAP యొక్క అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ క్యాలిక్యులేషన్.

c. సవరించిన AGB శాతాలు సంవత్సరానికి ఒకసారి లెక్కించబడతాయి మరియు క్యాలెండర్ సంవత్సరం ప్రారంభం అయిన తర్వాత 120వ రోజునుండి వర్తించబడతాయి.

4. *వార్షిక స్థూల కుటుంబ ఆదాయం:* పన్నులు తీసివేయడానికి ముందు అన్ని మూలాల నుండి కుటుంబ వార్షిక సంపాదనల మొత్తం మరియు నగదు ప్రయోజనాలు, పిల్లల మద్దతు కొరకు చేసిన చెల్లింపులు మినహాయించుకొని, యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసుకు నివేదించవలెను. కుటుంబ ఆదాయంలో సంపాదనలు, నిరుద్యోగ భృతి, కార్మిక భృతి, సామాజిక భద్రత, అనుబంధ భద్రతా ఆదాయం, ప్రభుత్వ సహాయం, ప్రముఖుల చెల్లింపులు, జీవించియున్నవారి ప్రయోజనాలు, పింఛను లేదా ఉద్యోగ విరమణ ఆదాయం, వడ్డీ, డివిడెండ్స్, భరణం, పిల్లల మద్దతు మరియు ఇతర మూలాలు మాత్రమే కాకుండా మరెన్నో ఉంటాయి.

5. *నియోజిత సేవలు:* తక్షణ శ్రద్ధ అవసరం లేని స్థితికి చికిత్స చేసే సర్వీసులు. నియోజిత సేవలలో రోగికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ అత్యవసరం కాని చికిత్సలు, అలాగే వైద్యపరంగా అవసరమైన సర్వీసులు మరియు కేవలం అందంగా కనిపించడం కోసం చేసే కాస్మెటిక్ మరియు దంత సర్జరీ వంటి వైద్యపరంగా అవసరం లేని సర్వీసులు లేదా సాధారణంగా ఆరోగ్య భీమా ప్లాన్ల కింద వర్తింపు లేని ఇతర నియోజిత చికిత్సలు ఇందులో ఉంటాయి. వైద్యపరంగా అవసరం లేని నియోజిత సేవలు ఆర్థిక సహాయం కొరకు పరిగణించబడవు.

6. *అత్యవసర సర్వీసులు:* తక్షణ వైద్య సహాయం అందకపోతే సహేతుకంగా వ్యక్తి (గర్భిణి విషయంలో, మహిళ లేదా గర్భస్థ శిశువు) యొక్క ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే, లేదా శరీర విధులకు తీవ్రమైన వైఫల్యం కలిగించే లేదా ఏదైనా శరీర అవయవం లేదా భాగం తీవ్రంగా పని చేయలేకపోవడం వంటి తగిన తీవ్రత (తీవ్రమైన నొప్పితో సహా) యొక్క తీవ్రమైన లక్షణాలు గల వైద్య స్థితి కొరకు రోగికి అందించే సేవలు.

7. *అసాధారణ వసూలు చర్యలు (ఎక్స్ట్రార్డినరీ కలెక్షన్ ఆక్షన్స్) (ECAs):* ఇవి చట్టపరమైన లేదా న్యాయ ప్రక్రియ అవసరమైన కలెక్షన్ చర్యలు, అలాగే మరొక పక్షానికి రుణాన్ని అమ్మడం లేదా క్రెడిట్ ఏజన్సీలు లేదా బ్యూరోలకు ప్రతికూల సమాచారాన్ని నివేదించడం వంటి ఇతర కార్యకలాపాలు కూడా ఇందులో ఉండవచ్చు. ECAలలో MHSHK జోక్యం చేసుకోదు, లేదా దాని కలెక్షన్ వెండర్లను ECAలలో జోక్యం చేసుకోవడానికి అనుమతించదు. MHSHK యొక్క సేకరణ పాలసీల గురించి మరింత సమాచారం MHSHK యొక్క ప్రత్యేక MHSHK బిల్లింగ్ మరియు సేకరణల పాలసీలో కనుగొనవచ్చు; ఈ పాలసీ యొక్క ఉచిత కాపీలు ఆన్లైన్లో అందుబాటులో ఉన్నాయి: http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/ లేదా ఉచిత పేపర్ కాపీలు అభ్యర్థనపై అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో లేదా (281) 312-4012 లేదా 281-312-4000, ఆప్షన్ 5 కాల్ చేయడం ద్వారా అందుబాటులో ఉంటాయి.

8. *కుటుంబం*: రోగి, రోగి యొక్క జీవిత భాగస్వామి/సహజీవన భాగస్వామి, రోగి యొక్క తల్లిదండ్రులు లేదా సంరక్షకులు (రోగి మైనర్ అయిన పక్షములో) మరియు రోగి యొక్క లేదా తల్లిదండ్రుల యొక్క ఆదాయ పన్ను రిటర్నుపై పేర్కొన్న ఆధారపడినవారు లేదా రోగి యొక్క లేదా అతని/ఆమె యొక్క తల్లిదండ్రుల లేదా సంరక్షకుల ఇంట్లో నివసిస్తున్నవారు.

9. *ఫెడరల్ పావర్టీ లెవల్ ("FPL")*: వ్యక్తి పేదరికం ప్రారంభంలో ఉన్నాడని భావించబడే ఆదాయ స్థాయి. ఈ ఆదాయ స్థాయి కుటుంబంలోని వ్యక్తుల సంఖ్యను బట్టి వేర్వేరుగా ఉంటుంది. యునైటెడ్ స్టేట్స్ ఆరోగ్య విభాగం మరియు మానవ సేవల ద్వారా పేదరిక స్థాయి సంవత్సరానికి ఒకసారి అప్డేట్ చేయబడుతుంది మరియు సమాఖ్య రిజిస్టరులో ప్రచురింపబడుతుంది. ఈ FAP యొక్క ప్రయోజనాల కొరకు, ప్రచురింపబడిన ఈ మార్గదర్శకాలలో సూచించబడిన పేదరిక స్థాయి స్థూల ఆదాయాన్ని సూచిస్తుంది. ఈ FAP ప్రయోజనాల కొరకు ఉపయోగించబడే FPL సంవత్సరానికి ఒకసారి అప్డేట్ చేయబడుతుంది. ప్రస్తుత FPLలను ఎగ్జిబిట్ B - FAP యొక్కసమాఖ్య పేదరిక మార్గదర్శకాలలో కనుగొనవచ్చు.

10. *ఆర్థిక సహాయం*: ఆర్థిక సహాయం అంటే రోగులకు ఆసుపత్రి సెట్టింగులో MHSHK ద్వారా అందించబడే వైద్యపరంగా అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు అత్యవసర సేవలు కొరకు అవసరమైన ఆర్థిక వనరులు పొందడంలో వారికి సహాయపడడం కొరకు FAPలో పేర్కొన్న నిర్థిష్ట ఆర్థిక మరియు ఇతర అర్హత ప్రాతిపదిక గల రోగులకు MHSHK అందించే సహాయం. అర్హత గల రోగులలో బీమా లేని రోగులు, తక్కువ ఆదాయం గల రోగులు మరియు పాక్షిక కవరేజ్ ఉండి, వారి వైద్య బిల్లులలో మిగిలినభాగాన్ని కొంత లేదా మొత్తం చెల్లించలేని రోగులు ఉండవచ్చు.

11. *వైద్యపరంగా అవసరమైన సర్వీసులు*: వ్యాధి నిర్ధారణ, నేరుగా సంరక్షణ మరియు ఒక వైద్య స్థితికి చికిత్స అందించే, స్థానిక ప్రదేశంలో మంచి వైద్య విధానం యొక్క ప్రాతిపదికకు తగినవి, మెడికేర్ మరియు మెడికాయిడ్ ప్రోగ్రామ్ల ద్వారా వైద్యపరంగా అవసరమైనవిగా పరిగణించబడేవి మరియు కవర్ చేయబడేవి మరియు ప్రధానంగా రోగి లేదా వైద్యుని సౌకర్యం కొరకు కాని సర్వీసులు మరియు సరఫరాలు. వైద్యపరంగా అవసరమైన సర్వీసులలో కాస్మెటిక్ సర్జరీ లేదా సామాజిక, విద్య, లేదా వృత్తిపరమైన సర్వీసుల వంటి వైద్యపరం కాని సర్వీసులు ఉండవు.

12. *సాదా భాష సారాంశం ("PLS")*: MHSHK యొక్క FAPలో క్రిందివి ఉన్నాయి: (a) అర్హతా అవసరాలు మరియు ఇవ్వబడే సహాయం యొక్క క్లుప్తమైన వివరణ; (b) ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు పొందగల వెబ్సైట్ల జాబితా మరియు భౌతిక ప్రదేశాలు; (c) FAP యొక్క ఉచిత పేపర్ కాపీ ఎలా పొందాలో సూచనలు; (d) దరఖాస్తు ప్రక్రియలో సహాయం కొరకు సంప్రదింపు సమాచారం; (e) అందుబాటులో గల FAP మరియు సంబంధిత డాక్యుమెంట్ల యొక్క భాషా అనువాదాలు; మరియు (f) ఆర్థిక సహాయం కొరకు నిర్ణయించబడిన రోగులు అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సర్వీసుల కొరకు సాధారణంగా బిల్ చేయబడే మొత్తాల కన్నా ఎక్కువ ఛార్జీ విధించబడదని తెలిపే ధృవీకరించే ప్రకటన.

13. *సహేతుకమైన ప్రయత్నాలు:* రోగి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావడానికి ముందు రోగికి FAP యొక్క సాదాసీదా భాష సారాంశాన్ని అందించడం ద్వారా MHSHK యొక్క FAP గురించి రోగికి నోటిఫికేషన్ అందించడానికి MHSHK సహేతుకమైన ప్రయత్నాలు చేస్తుంది. అంతేకాకుండా, MHSHK యొక్క FAP గురించి రోగులకు తెలియజేయడానికి MHSHK క్రిందిచర్యలు తీసుకుంటుంది:

    a. *అసంపూర్ణ దరఖాస్తులు:* ఒక రోగి మరియు/లేదా కుటుంబం అసంపూర్ణమైన దరఖాస్తులను సమర్పించినట్లయితే, ఏ అదనపు సమాచారం లేక డాక్యుమెంటేషన్ అవసరమో వివరిస్తూ MHSHK ఒక లిఖితపూర్వక నోటిఫికేషన్ అందిస్తుంది.

    b. *పూర్తి చేసిన దరఖాస్తులు:* ఒకవేళ రోగి మరియు/లేదా కుటుంబం పూర్తి చేసిన ఆర్థిక సహాయం దరఖాస్తును ఇస్తే, రోగి ఆర్థిక సహాయం కొరకు అర్హులా కాదా అనే నిర్ణయాన్ని తెలియజేస్తూ సకాలములో MHSHK లిఖితపూర్వక నోటిఫికేషన్ అందిస్తుంది మరియు నిర్ణయాన్ని (వర్తిస్తే, రోగి ఏ సహాయానికి అర్హులో తెలియజేయడంతో సహా) మరియు ఈ నిర్ణయం తీసుకోవడానికి పరిశీలించిన ఆధారాలను లిఖితపూర్వకంగా రోగికి తెలియజేస్తుంది. ఈ నోటిఫికేషన్‌లో ఆర్థిక సహాయ శాతం మొత్తము (ఆమోదించిన దరఖాస్తుల కొరకు) లేదా తిరస్కరణ కొరకు కారణం(లు) మరియు వర్తించే పక్షంలో రోగి మరియు/లేదా కుటుంబం నుండి ఆశించబడే చెల్లింపు ఉంటాయి. పూర్తి చేసిన దరఖాస్తును మూల్యాంకనం చేసే సమయంలో రోగి మరియు/లేదా కుటుంబం స్టేట్‌మెంట్‌లను అందుకుంటూ ఉంటారు.

    c. *రోగి స్టేట్‌మెంట్స్:* రోగి యొక్క అకౌంట్ మరియు బాకీ ఉన్న మొత్తం వివరిస్తూ MHSHK స్టేట్‌మెంట్‌లను వరుసగా పంపిస్తుంది. రోగి స్టేట్‌మెంట్స్ లో, రోగికి అందుబాటులో గల ఏవైనా బీమా కవరేజి గురించి MHSHKకి తెలియజేయవలసిన బాధ్యత రోగిదేనని అభ్యర్థన, MHSHK యొక్క FAP, ఆర్థిక సహాయం అభ్యర్థించడానికి టెలిఫోన్ నంబరు, FAP డాక్యుమెంట్‌లు పొందే వెబ్‌సైట్ చిరునామా ఉంటాయి.

    d. *MHSHK వెబ్‌సైట్:* ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ యొక్క వివరణతో, ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని MHSHK యొక్క వెబ్‌సైట్‌లో బాగా కనబడే ప్రదేశంలో నోటీసును పోస్ట్ చేస్తుంది. FAP ప్రకారం కవర్ చేయబడే మరియు కవర్ చేయబడని ప్రొవైడర్ల జాబితాతో సాదాసీదా భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు బిల్లింగ్ మరియు సేకరణ పాలసీని MHSHK వెబ్‌సైట్‌లో MHSHK, FAPని పోస్ట్ చేస్తుంది: http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/. MHSHK కోరిన మీదట, అత్యవసర విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఈ డాక్యుమెంట్ల యొక్క ఉచిత పేపర్ కాపీలను అందుబాటులో ఉంచుతుంది.

14. *తగిన బీమాలేని రోగి:* బీమా యొక్క పాలసీ కింద రోగి పూర్తిగా లేదా పాక్షికంగా కవర్ అయితే, అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సంరక్షణ అందుకోవడం వలన, అందుకున్న సంరక్షణకు మిగిలిన బ్యాలెన్స్ చెల్లించడానికి వారి సామర్థ్యాన్ని మించిపోయే ఖర్చులు గల ఒక రోగి.

15. *బీమాలేని రోగి:* MHSHK ద్వారా అందించబడే ఆరోగ్య సంరక్షణ సర్వీసుల కొరకు రోగి ద్వారా పొందిన లేదా ఇతర మూలాల నుండి పొందిన డాక్యుమెంట్లు అలాగే, సమాచారం ఆధారంగా MHSHK నిర్ణయించిన ప్రకారం ఒక ఆరోగ్య బీమా పాలసీ కింద పూర్తిగా లేదా పాక్షికంగా కవర్ కాని రోగి మరియు ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య బీమా ఆరోగ్య ప్రయోజనం లేదా ఇతర ఆరోగ్య కవరేజీ ప్రోగ్రాం (వీటికే పరిమితం కాకుండా, వీటితో పాటు ప్రైవేట్ బీమా, మెడికేర్ లేదా మెడికాయిడ్ లేదా నేర బాధితుల సహాయం) కింద ప్రయోజనం పొందే లబ్దిదారు కానివారు మరియు కార్మిక నష్ట పరిహారం, ఆటోమొబైల్ బీమా, ఇతర మూడవ పక్షం బీమా లేదా బాధ్యత కింద గాయం ఖర్చుల కొరకు తిరిగి భర్తీ చేయబడని వారు.

**<u>సమీక్ష ప్రమాణాలు:</u>**

1. *కమ్యూనికేషన్:* ఆర్థిక సహాయం యొక్క అందుబాటు గురించి మన రోగులు, కుటుంబాలు మరియు విశాలమైన సంఘానికి తెలిసేలా చేయడం కొరకు, ఆర్థిక సహాయం యొక్క అందుబాటు గురించి రోగులకు మరియు సందర్శకులకు తెలియజేయడానికి మరియు ప్రతి ఆసుపత్రి వద్ద సేవలందించే విశాలమైన సంఘం సభ్యులకు ఈ FAP గురించి విస్తృతంగా ప్రచారం చేయడానికి MHSHK అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యలలో క్రిందివి ఉన్నాయి:

    a. *రోగి సమ్మతి:* ఆరోగ్య సంరక్షణ సేవల కొరకు రిజిస్ట్రేషన్ సమయంలో సంతకం చేసిన ఆరోగ్య సంరక్షణ సమ్మతిలో ఒకవేళ స్వచ్ఛంద సేవలు అవసరమో కాదో తెలిపే స్టేట్‌మెంట్ ఉంటుంది, అర్హత నిర్ధారణ అనేది ఆసుపత్రిలో చేరిన తర్వాత, లేదా అంశాలవారీ బిల్ లేదా స్టేట్‌మెంట్‌ను అందుకున్న తర్వాత అభ్యర్థించబడుతుంది.

    b. *ఆర్థిక కౌన్సెలింగ్:* MHSHK రోగులు ఆసుపత్రి బిల్లులలో తమ భాగాన్ని చెల్లించడంలో ఇబ్బంది ఎదుర్కొంటే, వారి ఆసుపత్రి ఆర్థిక కౌన్సెలర్ నుండి సమాచారాన్ని పొందాలని ప్రోత్సహించడమైనది. బీమా లేని వారు, తగిన బీమా లేనివారు లేదా మేము అందించే ఆరోగ్య సంరక్షణ సేవలకు చెల్లించడంతో సంబంధం గల ఇతర ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొంటున్నరోగులకు సహాయం చేయడానికి మా ఆర్థిక కౌన్సెలర్లు అన్ని ప్రయత్నాలు చేస్తారు. ప్రభుత్వం నిధులు ఇచ్చే వివిధ ప్రోగ్రామ్‌ల కొరకు రోగులకు అర్హత ఉందో లేదో ఆర్థిక కౌన్సెలర్లు పరిశీలించవచ్చు, కార్మిక నష్టపరిహారం లేదా బాధ్యతా దావా విషయంలో సహాయం చేయవచ్చు, పొడిగించబడిన సమయ చెల్లింపు ప్లాన్ ఏర్పరచవచ్చు

లేదా ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేయడానికి రోగులకు సహకరించవచ్చు.

c. *ప్లెయిన్ లాంగ్వేజ్ సమ్మరీ మరియు దరఖాస్తు:* సర్వీసు యొక్క ప్రారంభ ఆచరణ సమయంలో వీలైనంత త్వరగా అందరు రోగులకు MHSHK యొక్క FAP గురించి సాదాసీదా భాషా సారాంశాన్ని మరియు ఆర్థిక సహాయం దరఖాస్తు యొక్క పేపర్ కాపీని అందుబాటులో ఉంచుతారు. కోరిన మీదట, అత్యవసర విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఈ డాక్యుమెంట్ల యొక్క ఉచిత పేపర్ కాపీలను MHSHK అందుబాటులో ఉంచుతుంది. మెయిల్ లేదా 281-312-4012 లేదా 281-312-4000, ఆప్షన్ 5 కాల్ చేయడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలు అందుబాటులో ఉంటాయి.

d. *అనువాదం చేసిన కాపీలు అందుబాటులో ఉన్నాయి:* MHSHK, తన FAP, సాదాసీదా భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు, అలాగే బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీలను దాని ఆసుపత్రి సదుపాయాల ద్వారా సేవలందించబడుతున్న కమ్యూనిటీ యొక్క ఐదు (5%) శాతం తక్కువగా గల పరిమిత ఇంగ్లీష్ నిపుణులైన వ్యక్తులు లేదా 1,000 వ్యక్తుల కొరకు అనువాదం చేస్తుంది. అభ్యర్థనపై, MHSHK వెబ్‌సైట్ మరియు అత్యవసర విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఈ డాక్యుమెంట్ల యొక్క ఉచిత పేపర్ కాపీలను MHSHK అందుబాటులో ఉంచుతుంది. మెయిల్ లేదా 281-312-4012 లేదా 281-312-4000, ఆప్షన్ 5 కాల్ చేయడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలు అందుబాటులో ఉంటాయి.

e. సైనేజ్: ఆర్థిక సహాయాన్ని తెలిపే అన్ని ప్రదర్శన బోర్డులు అత్యవసర పరిస్థితి విభాగం మరియు రోగి రిజిస్ట్రేషన్ ప్రదేశాలతో పాటుగా మరిన్ని చోట్ల ప్రజలకు కనిపించే ప్రదేశాలలో స్పష్టంగా మరియు ప్రస్ఫుటంగా ప్రదర్శించబడతాయి. ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని మరియు మరింత సమాచారం కొరకు ఆర్థిక కౌన్సెలరును సంప్రదించడానికి ఫోన్ నంబరును ఈ సైనేజ్ సూచిస్తుంది.

f. వెబ్‌సైట్: ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ యొక్క వివరణతో, ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని MHSHK యొక్క వెబ్‌సైట్‌లో బాగా కనబడే ప్రదేశంలో నోటీసును పోస్ట్ చేస్తుంది. FAP ప్రకారం కవర్ అయ్యే మరియు కవర్ కాని ప్రొవైడర్ల జాబితాతో సాదాసీదా భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు బిల్లింగ్ మరియు సేకరణ పాలసీని MHSHK వెబ్‌సైట్లలో MHSHK, FAPని పోస్ట్ చేస్తుంది: http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/

g. *రోగి బిల్లులు మరియు స్టేట్‌మెంట్స్:* రోగి స్టేట్‌మెంట్స్ లో రోగికి అందుబాటులో గల ఏవైనా బీమా

కవరేజీ గురించి MHSHK కి తెలియజేయవలసిన బాధ్యతరోగిదేనని అభ్యర్థన; మరియు MHSHK FAP యొక్క నోటీసు ఉంటుంది, ఆర్థిక సహాయం అభ్యర్థించడానికి టెలిఫోన్ నంబరు, మరియు ఆర్థిక సహాయం డాక్యుమెంట్లు పొందడానికి వెబ్‌సైట్ చిరునామా ఉంటాయి.

h. మెయిల్ లేదా ఫ్యాక్స్: రోగులు ఈ డాక్యుమెంట్ల ఉచిత కాపీల కొరకు లిఖితపూర్వక అభ్యర్థనను మరియు వ్యక్తి యొక్క పూర్తి పేరు మరియు MHSHK ఈ కాపీలను ఎక్కడికి పంపాలో ఆ మెయిలింగ్ అడ్రసును కింది అడ్రసుకు మెయిల్ లేదా ఫ్యాక్స్ చేయవచ్చు.

Memorial Hermann Surgical Hospital Kingwood
Attn: Financial Assistance
300 Kingwood Medical Drive
Suite 100
Kingwood, Texas 77339
ఫ్యాక్స్: 281-358-2461

2. *అర్హత నిర్ధారణ:* ఆర్థిక అవసరానికి సంబంధించి వైయక్తిక మూల్యాంకనం కలిగి ఉండే విధానాలకు అనుగుణంగా ఆర్థిక సహాయం నిర్ధారించబడుతుంది. ఆ విధానాలు క్రింద వివరించబడ్డాయి:

a) ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ, దీనిలో ఆర్థిక అవసరాన్ని నిర్ధారించడానికి సంబంధించిన వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం మరియు డాక్యుమెంటేషన్ కొరకు సహకరించవలసిందిగా రోగి లేదా హామీదారును కోరడమైనది;

b) రోగి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావడానికి ముందు రోగికి సాదాసీదా భాష సారాంశంలో MHSHK యొక్క FAP గురించి రోగికి నోటిఫికేషన్ ఇవ్వడంతో సహా ఒక వ్యక్తి FAP కి అర్హులా కాదా అని నిర్ణయించడంలో MHSHK సహేతుకమైన ప్రయత్నాలు చేస్తుంది. అంతేకాకుండా, MHSHK యొక్క FAP గురించి రోగులకు తెలియజేయడానికి MHSHK ఈ క్రింది చర్యలు తీసుకుంటుంది:

i) *అసంపూర్ణ దరఖాస్తులు:* ఒకవేళ రోగి మరియు/లేదా కుటుంబం ఒక అసంపూర్ణమైన దరఖాస్తును సమర్పిస్తే, ప్రారంభ దరఖాస్తు అందుకున్న నలభై ఐదు (45) రోజులలోగా, ఏ అదనపు సమాచారం లేక డాక్యుమెంటేషన్ అవసరమో వివరిస్తూ MHSHK ఒక లిఖితపూర్వక నోటిఫికేషన్ అందిస్తుంది.

ii) *రోగి స్టేట్‌మెంట్స్:* రోగి స్టేట్‌మెంట్లలో, అందుబాటులో ఉన్న ఏదైనా ఆరోగ్య బీమా కవరేజ్ గురించి MHSHKకు తెలియజేయవలసిన బాధ్యత రోగికి ఉందనే ఒక స్టేట్‌మెంట్ మరియు MHSHK యొక్క FAP నోటీసు, ఆర్థిక సహాయం అభ్యర్థించడానికి ఒక టెలిఫోను నంబరు మరియు FAP డాక్యుమెంట్లు పొందగల వెబ్‌సైట్ చిరునామా ఉంటాయి.

iii) *MHSHK వెబ్‌సైట్:* ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ యొక్క వివరణతో, ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని MHSHK యొక్క వెబ్‌సైట్‌లో బాగా కనబడే ప్రదేశంలో నోటీసును పోస్ట్ చేస్తుంది. MHSHK వెబ్‌సైట్‌లో: http://www.memorialhermannkingwood.com/financial-assistance-program/, తన FAPను, అలాగే FAP క్రింద కవర్ అయ్యేవారు మరియు కవర్ కాని ప్రొవైడర్ల జాబితా, సరళమైన భాషలో సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు దాని బిల్లింగ్ మరియు వసూళ్ల పాలసీలను MHSHK పోస్ట్ చేస్తుంది.

iv) *అభ్యర్థనపై అందించే డాక్యుమెంట్లు:* MHSHK, FAP క్రింద కవర్ అయ్యేవారు మరియు కవర్ కాని ప్రొవైడర్ల జాబితా, సరళమైన భాషలో సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు దాని బిల్లింగ్ మరియు వసూళ్ల పాలసీ యొక్క ఉచిత పేపరు ప్రతులను అభ్యర్థించినప్పుడు అత్యవసర పరిస్థితి విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో అందించడం జరుగుతుంది.

c) ట్రాన్స్‌యూనియన్ లేదా ఎక్స్‌పీరియన్ ద్వారా క్రెడిట్ స్కోర్లతో సహా రోగి లేదా హామీదారు యొక్క చెల్లింపు సామర్థ్యంపై సమాచారాన్ని అందించేటటువంటి బయట బహిరంగంగా అందుబాటులో గల సమాచార మూలాల వినియోగం;

d) MHSHK వద్ద అందించబడిన మునుపటి సేవల కొరకు అందుకోవాల్సియున్న రోగి యొక్క బాకీ ఖాతాలు మరియు రోగి యొక్క చెల్లింపు లేదా తీర్చని ఋణం చరిత్ర యొక్క ఒక సమీక్ష;

e) MHSHK ద్వారా అందించబడే ఆర్థిక సహాయ స్థాయిలు ఆదాయం, కుటుంబ పరిమాణం మరియు FPL పై ఆధారపడి ఉంటాయి. ఆర్థిక సహాయం కొరకు బీమా లేని లేదా తగినంతగా బీమా లేని ఇరువురు రోగులు దరఖాస్తు చేయవచ్చు; మరియు

f) ఆర్థిక సహాయం కోసం రోగి అర్హత, క్రింద వివరించిన ప్రమాణం మీద ఆధారపడి ఉంటుంది మరియు రోగి ఆర్థిక స్థితి, ఉపశమనం కలిగించే ఆర్థిక పరిస్థితులు మరియు మూడవ పార్టీ ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల అందుబాటు మీద ఆధారపడి మారుతూ ఉంటుంది. సమాఖ్య ప్రభుత్వం ద్వారా FPL మార్గదర్శకాలు ప్రచురింపబడిన తర్వాత అర్హత మార్గదర్శకాలు సంవత్సరానికి ఒకసారి సవరించబడతాయి. క్రింద పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం అధిక ఆదాయం గల కుటుంబాలు చెల్లింపు ప్లాన్ పరిగణన కొరకు స్క్రీన్ చేయబడవచ్చు.

3. *రోగి ఆర్థిక సహాయం అర్హత*: FPLల ఆధారంగా, ఆర్థిక సహాయం కొరకు అర్హత సాధించిన బీమా లేని లేక తగినంత బీమా లేని రోగులకు అందించే రాయితీలను నిర్ణయించడానికి FPLs పై ఆధారపడి క్రింది ప్రమాణాలు ఉపయోగించబడతాయి. తగిన బీమా లేని రోగులు తప్పనిసరిగా ఛారిటీ కొరకు అర్హులు కావడానికి ముందు వారి బీమా బిల్ చేయించుకుని ఉండాలి. రోగులకు AGB కన్నా ఎక్కువగా చార్జి చేయబడలేదని నిర్ధారించడానికి ఆర్థిక

సహాయానికి అర్హులు గల రోగులకు అందించే రాయితీలు AGB శాతం పరిమితులకు ప్రతిగా సమీక్షించబడతాయి.

a. **ఉచిత సంరక్షణ:**

i. బీమా సదుపాయం లేని రోగి కుటుంబ వార్షిక స్థూల ఆదాయం ప్రస్తుత ఫెడరల్ పావర్టీ గైడ్‌లైన్స్ కంటే రెండు వందల శాతానికి (200%) సమానంగా లేదా తక్కువ ఉంటే, గ్రాస్ ఇన్కమ్ ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ఎలిజిబిలిటీ టేబుల్‌లో (ఎక్జిబిట్ A - అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ క్యాల్కులేషన్) పేర్కొనబడినట్లు, రోగి (లేక ఇతర బాధ్యతగల పార్టీ) ఉచిత సంరక్షణకి (100% రాయితీ) అర్హత పొందుతారు మరియు అకౌంటు బకాయిలో ఏ భాగాన్ని చెల్లించనవసరం లేదు.

ii. మెడికేర్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కవరేజి గల రోగులు మరియు మెడికెయిడ్ ద్వారా ద్వితీయ స్థాయి కవరేజికి అర్హులైనవారు మెడికెయిడ్‌ను బిల్ చేసి, THMP లేదా నిర్వహించబడిన మెడికెయిడ్ చెల్లింపుదారు నుండి నిర్ణీత క్లెయిమ్‌ను స్వీకరించిన తర్వాత మిగిలిన ఏదైనా బ్యాలెన్స్‌పై వంద (100%) శాతం రాయితీని స్వీకరిస్తారు.

b. **రాయితీ ఇవ్వబడిన సంరక్షణ:**

i. ప్రస్తుత సమాఖ్య పేదరిక మార్గదర్శకాల ప్రకారం వార్షిక కుటుంబ ఆదాయం రెండు వందల శాతం (200%)కన్నా ఎక్కువ, అయితే నాలుగు వందల కన్నా (400%) తక్కువ గల రోగులు/వ్యక్తులు బీమా రోగులకు అమౌంట్ జనరల్లీ బిల్డ్ (AGB) కు చార్జీల రాయితీకి అర్హులు కావచ్చు.

ii. తమ ఆసుపత్రి బిల్లుల బకాయిలు కలిగి ఉన్న రోగులు, ఈ క్రింది ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే రాయితీకి అర్హులు కావచ్చు: 1) బ్యాలెన్స్ వ్యక్తి యొక్క వార్షిక స్థూల ఆదాయం కన్నా పది శాతం (10%) ఎక్కువ ఉంటే; 2) మిగిలిన బిల్ బ్యాలెన్స్ మొత్తం లేదా దానిలో కొంత భాగాన్ని చెల్లించలేకపోతే; మరియు 3) బిల్ బ్యాలెన్స్ కనీసం $5,000 ఉంటే. ఈ పరిస్థితులలో, అర్హత నిర్ధారణ చేయడానికి సంబంధించి రోగి లేదా హామీదారు FAP ప్రక్రియకు సహకరించాలని మరియు వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం మరియు డాక్యుమెంటేషన్ ఇవ్వాలని కోరడమైనది. ఆమోదించబడితే, మిగిలి ఉన్న అకౌంటు బకాయిల కోసం రోగి తన కుటుంబ వార్షిక స్థూల ఆదాయంలో పది శాతానికి (10%) మించకుండా చెల్లించడానికి బాధ్యత కలిగి ఉంటారు లేదా AGB రాయితీ, ఇందులో ఏది తక్కువ అయితే అది మరియు రోగి

ఆర్థిక పరిస్థితికి అత్యంత ప్రయోజనకరంగా ఉండేది వర్తించబడుతుంది.

4. *అర్హత సమయ వ్యవధి:*

బీమా లేని రోగులకు, ఆర్థిక సహాయం మరియు ముందస్తు అర్హత నిర్ధారణలు అన్ని ఓపెన్ సెల్ఫ్-చెల్లింపు బ్యాలెన్సులు మరియు ప్రస్తుత సంరక్షణ చికిత్స పునరావృతమయ్యే ప్రభావం ఉంటుంది. రోగి యొక్క అర్హత, ప్రొసీజర్ సెక్షన్ 3 లో పేర్కొన్న అంశాలపై ఆధారపడి నిర్ణయించబడుతుంది మరియు త్వరిత లేదా సకాలంలో చెల్లింపులు చేయడం కోసం ప్రతికూలంగా ఉండదు. దానితోపాటు, ఆర్థిక సహాయం దరఖాస్తును పూర్తి చేసిన రోగులకు రోగి నుండి తదుపరి చర్య అవసరం లేకుండానే రాబోయే ఆరు నెలలకు అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేయబడుతుంది. ఆరు (6) నెలల వ్యవధిలో రోగి యొక్క ఆర్థిక స్థితిలో ఏవైనా ముఖ్యమైన మార్పులు వస్తే, రోగి MHSHKకు తెలియజేయాలి, ఇది ఈ మార్పు జరిగిన ముప్పై (30) రోజుల లోపల ఆర్థిక సహాయం యొక్క అర్హతను ప్రభావితం చేయవచ్చు. కుటుంబ ఆదాయంలో వచ్చిన ముఖ్యమైన మారుగుదలను తెలియజేయడంలో రోగి విఫలమైతే, ఆ మారుగుదల తర్వాత MHSHK అందించే ఆర్థిక సహాయం రద్దు చేయబడవచ్చు.

5. *అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సర్వీసులు:* ఆసుపత్రి భవనంలో అందించే అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సర్వీసులకు ఆర్థిక సహాయం పరిమితం చేయబడింది. రోగి యొక్క చెల్లింపు సామర్థ్యానికి సంబంధం లేకుండా, అత్యవసర వైద్య స్థితులకు చికిత్సకు సంబంధించి సమాఖ్య లేదా రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా MHSHK యొక్క బాధ్యతలు లేదా ఆచరణలను మార్చడానికి ఈ సెక్షన్‌లో ఏదీ ఉద్దేశించబడలేదు.

6. *దరఖాస్తు ప్రక్రియ*

   a. *ఎలా దరఖాస్తు చేయాలి:* జతపరచవలసిన డాక్యుమెంటేషన్ తో పాటు ఆర్థిక సహాయం దరఖాస్తును పూర్తి చేసి, సమర్పించాలి. క్రింది MHSHK వెబ్ సైటులో డౌన్‌లోడ్ చేసుకోవడానికి దరఖాస్తు యొక్క ఉచిత కాపీలు అందుబాటులో ఉన్నాయి: http://www.memorialhermannkingwood.com/financial-assistance-program. అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఉచిత పేపర్ కాపీలు కూడా అందుబాటులో ఉంటాయి. మెయిల్ లేదా 281-312-4012 లేదా 281-312-4000, ఆప్షన్ 5 కాల్ చేయడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలు అందుబాటులో ఉంటాయి.

   b. దరఖాస్తుదారులు పూర్తి చేసిన దరఖాస్తు మరియు జతపరచిన డాక్యుమెంట్లతో ఆసుపత్రి యొక్క ఆర్థిక కౌన్సెలర్‌కు పంపవచ్చు లేదా వాటిని ఈ క్రింద తెలిపిన చిరునామాకు మెయిల్ చేయవచ్చు. సమాచార డెస్క్‌కు వెళ్లి ఆర్థిక కౌన్సెలర్ తో

మాట్లాడాలని చెప్పి, రోగులు ఆసుపత్రి ఆర్థిక సహాయ కౌన్సెలర్‌ను కలుసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియలో సందేహాలు, దరఖాస్తు నింపడంలో సహాయం లేదా సమర్పించబడిన దరఖాస్తు యొక్క స్థితిని తెలుసుకోవడం కోసం, ఆసుపత్రి ఆర్థిక కౌన్సెలర్లు వ్యక్తిగతంగా ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉంటారు లేదా మీరు 281-312-4012 లేదా 281-312-4000, ఆప్షన్ 5కి కాల్ చేయవచ్చు.

c. పూర్తి చేసిన దరఖాస్తులను ఎక్కడికి పంపాలి:

Memorial Hermann Surgical Hospital Kingwood
Attn: Financial Assistance
300 Kingwood Medical Drive
Suite 100
Kingwood, Texas 77339

-లేదా-

ఫ్యాక్స్: 281-358-2461

d. ఆర్థిక సహాయం లేదా ముందస్తు అర్హతను పరిగణనలోకి తీసుకోవలసిన అభ్యర్థనలు ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులలో ఎవరిచే అయినా దరఖాస్తు వ్యవధి లోపున ప్రారంభించబడవచ్చు: (i) రోగి లేదా హామీదారు; (ii) రోగి లేదా హామీదారు యొక్క ప్రతినిధి; (iii) రోగి/దరఖాస్తుదారు తరపున MHSHK యొక్క ప్రతినిధి (iv) రోగిని చూస్తున్న వైద్యులు.

e. ఈ FAP లో ఎక్కడైనా సరే ఇతరత్రా పేర్కొన్న పరిగణనలతో సంబంధం లేకుండా, ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియలో సహకరించడం మరియు పూర్తిగా పాల్గొనే బాధ్యత రోగి కలిగి ఉంటారు. ఇందులో ఏదేని అందుబాటులో గల మూడవ పక్షం ఆరోగ్య కవరేజి గురించిన సమాచారం అందించడం; ప్రభుత్వ లేదా ఇతర ప్రోగ్రాంల (ఉదా. మెడికేర్, మెడికెయిడ్, మూడవ పక్షం బాధ్యత, క్లెయిమ్ బాధితుల నిధులు మొదలైనవి) ద్వారా నిధుల కొరకు దరఖాస్తు చేయడానికి అవసరమైన అన్ని డాక్యుమెంటేషన్ మరియు సర్టిఫికేషన్స్ సమయానుసారంగా నేరుగా అందించడం లేదా ఇతర ఆర్థిక సహాయం కొరకు రోగి యొక్క అర్హతను నిర్ధారించడం ఉన్నాయి. అలా చేయడంలో విఫలమైతే రోగి యొక్క ఆర్థిక సహాయం దరఖాస్తు యొక్క పరిగణనపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. MHSHK యొక్క దృష్టికి బలవంతపు పరిస్థితులు తీసుకురాబడితే తప్ప, MHSHK యొక్క అభ్యర్థన పంపిన ముప్పై (30) రోజులలో సమాచారం, సర్టిఫికేషన్ మరియు డాక్యుమెంట్స్ ఇవ్వాల్సి ఉంటుందని రోగులను కోరడం జరుగుతుంది. ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తును రోగి (లేదా హామీదారు/ప్రతినిధి) పూర్తి చేయాలి మరియు సంతకం చేయాలి.

f. ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసే ప్రక్రియలో ఆర్థిక కౌన్సెలర్ దరఖాస్తుదారుకు సహాయం చేయగలుగుతారు. ఒకవేళ రోగి మరణిస్తే, మరియు బాధ్యత గల వ్యక్తి గుర్తించబడకపోతే, అందుబాటులో గల సమాచారం మరియు డాక్యుమెంట్‌లను ఉపయోగించి MHSHK ప్రతినిధి అభ్యర్థనను ఉత్పన్నం చేయవచ్చు మరియు దరఖాస్తును పూర్తి చేయవచ్చు.

8. *కుటుంబ ఆదాయం*:

కుటుంబ ఆదాయం నిరూపించడానికి, ఒకవేళ రోగికి అట్టి పత్రాలు అందుబాటులో ఉంటే గనుక, ఈ క్రింది పత్రాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటిని అందించవచ్చు. రోగి యొక్క కుటుంబంలో ఒకరి కన్నా ఎక్కువ మంది ఉద్యోగం చేస్తున్న వ్యక్తులు ఉంటే, ప్రతి వ్యక్తి క్రింది వాటిలో నుండి ఒకటి లేదా ఎక్కువ డాక్యుమెంట్‌లను ఇవ్వవలసి ఉంటుంది:

i. అత్యంత ఇటీవల ఫైల్ చేసిన సమాఖ్య ఆదాయ పన్ను రిటర్న్;
ii. అత్యంత ఇటీవలి W-2 మరియు 1099 ఫారములు;
iii. అత్యంత ఇటీవలి పే స్టబ్ (లేదా వర్తిస్తే, నిరుద్యోగ స్టేట్‌మెంట్, సామాజిక భద్రత లేఖ మొదలైనవాటి కాపీ);
iv. నగదు రూపంలో చెల్లించబడితే యజమాని నుండి స్టేట్‌మెంట్; లేదా
v. కుటుంబ ఆదాయం గురించి మూడవ పక్షం నుండి ఏదైనా ఇతర పరిశీలన.

b. ఒకవేళ పైన జాబితా చేసిన ప్రతి కుటుంబ సభ్యుని (రోగితో సహా) లేదా సర్టిఫికేషన్ పై సంతకం చేసినవారి ఆదాయాన్ని తెలిపే డాక్యుమెంట్‌లలో కనీసం ఒకటి ఇచ్చినా మరియు సర్టిఫికేషన్ పై సంతకం చేసిన రోగి అట్టి డాక్యుమెంట్‌లు రోగి ఇవ్వలేకపోయినా డాక్యుమెంటేషన్ అందించడంలో విఫలమైన దానిని బట్టి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు అసంపూర్ణంగా భావించబడదు.

c. దరఖాస్తుదారు తప్పనిసరిగా అప్లికేషన్ సర్టిఫికేషన్‌లో సంతకం చేయాలి. దరఖాస్తుదారు ముఖ్యమైన సమాచారాన్ని తప్పుగా ఇచ్చారని తర్వాత ఇచ్చిన రుజువులు నిరూపిస్తే MHSHK నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవచ్చు లేదా సవరించవచ్చు.

*అదనపు డాక్యుమెంటేషన్*: MHSHK యొక్క FAP కొరకు ఆస్తులు లేదా ఖర్చుల డాక్యుమెంటేషన్ అవసరం లేదు. అయినప్పటికీ, ఈ FAPకి అనుగుణంగా అర్హత గల మొత్తాలకు సమానంగా లేదా ఎక్కువగా గల ఆర్థిక మొత్తాల అభ్యర్థన మద్దతు కొరకు ఆర్థిక ఇబ్బందిని చూపే

ఆస్తులు, ఖర్చులు ఆదాయం, బాకీ ఉన్న బకాయిలు లేదా ఇతర పరిస్థితుల గురించి అదనపు డాక్యుమెంటేషన్ అందించడానికి దరఖాస్తుదారులు ఎంచుకోవచ్చు.

9. *తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే సమాచారం*: ఒకవేళ మెడికల్ ఖర్చులు చెల్లించే సామర్థ్యాన్ని గురించి దరఖాస్తుదారు ఉద్దేశపూర్వకంగా తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని అందించినట్లు నిర్ధారించబడితే, MHSHK దరఖాస్తుదారు యొక్క ప్రస్తుత లేదా భవిష్యత్ దరఖాస్తులను తిరస్కరించవచ్చు. దురుద్దేశము లేకుండా తప్పుడు సమాచారం అందించియున్న పక్షములో, సరైన సమాచారం అందించిన తర్వాత దాని ఆధారంగా MHSHK నిర్ణయం తీసుకుంటుంది.
ఉద్దేశపూర్వకంగా రోగి అందించిన తప్పుడు సమాచారంపై ఆధారపడి ఒకవేళ ఆర్థిక సహాయం మంజూరు చేయబడియున్నట్లయితే, ముందుగా మంజూరు చేయబడిన ఆర్థిక సహాయాన్ని MHSHK రద్దు చేయవచ్చు,ఆ ఉదంతములో రోగి నుండి చెల్లింపును లేదా బాకీ ఉన్న ఏదైనా మొత్తాన్ని తిరిగి పొందడానికి MHSHKకు చట్టపరమైన అన్ని హక్కులు ఉంటాయి. ఒకవేళ తప్పుడు సమాచారం అందించడం అనేది ఉద్దేశపూర్వకంగా జరిగినది కాకపోతే, సరిచేయబడిన సమాచారం ప్రకారం MHSHK నిర్ణయాన్ని సవరిస్తుంది.

**<u>అంతర-సూచనలు:</u>**

రోగి బదిలీ పాలసీ (EMTALA మరియు టెక్సాస్ బదిలీ చట్టం అన్వయింపు)
ఫైనాన్షియల్ అసిస్టెన్స్ సాదా భాష సారాంశం
ఫైనాన్షియల్ అసిస్టెన్స్ దరఖాస్తు
బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీ

**<u>ఎగ్జిబిట్స్:</u>**

ఎగ్జిబిట్ A - అమౌంట్స్ జనరల్‌లో బిల్డ్ క్యాలిక్యులేషన్

ఎగ్జిబిట్ B - ఫెడరల్ పావర్టీ గైడ్‌లైన్స్

*తరువాతి పేజీలో కొనసాగింపు*

## ఎగ్జిబిట్ A - అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ క్యాలిక్యులేషన్

అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ అనేది, అత్యవసరమైన లేదా వైద్యపరమైన సర్వీసుల కోసం మెడికేర్ ఫీజు కొరకు MHSHK ఉపయోగించే బిల్లింగ్ మరియు కోడింగ్ ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. మెడికేర్ నుండి మొత్తం అనుమతించదగిన చెల్లింపు, అటువంటి క్లెయిముల కొరకు బిల్లు చేయబడే మొత్తం ఛార్జీలచే భాగించబడుతుంది, మరియు AGB శాతమును లెక్కించుటకు గాను వచ్చిన ఆ సంఖ్య 1 నుండి తీసివేయబడుతుంది.

**IP (ఇన్‌పేషెంట్) కొరకు AGB % = మెడికేర్ IP అనుమతించిన చెల్లింపు/ మెడికేర్ IP మొత్తం ఛార్జీలు**
**OP (ఔట్ పేషెంట్) కొరకు AGB % = మెడికేర్ OP అనుమతించిన చెల్లింపు/ మెడికేర్ OP మొత్తం ఛార్జీలు**

| సౌకర్యం | ఇన్‌పేషెంట్ | ఔట్ |
|---|---|---|
| Memorial Hermann Surgical Hospital - Kingwood | 30% | 14% |

2019 ఆర్థిక సంవత్సరము (జూలై 2018 – జూన్ 2019) AGB మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ OP: 14%**
**అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ IP: 30%**

*తరువాతి పేజీలో కొనసాగింపు*

# ఎగ్జిబిట్ B - ఫెడరల్ పావర్టీ గైడ్‌లైన్స్

సమాఖ్య పేదరిక మార్గదర్శకాలకు మార్పులు చేయబడినప్పుడు స్థూల నెలసరి ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక పునస్సమీక్షించబడింది. పట్టిక సంవత్సరానికి ఒకమారు అప్‌డేట్ చేయబడుతుంది.

స్థూల నెలసరి ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక అనగా, ఈ FAP క్రింద ఆర్థిక సహాయం అర్హతను నిర్ణయించుటలో MHSHK ఉపయోగించే ప్రస్తుత ఆదాయ పట్టిక.

స్థూల నెలసరి కుటుంబ ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక అనేది, సంబంధిత ప్రభుత్వ సంస్థలచే సమయానుగుణంగా చేయబడే సవరణల ప్రకారము సమాఖ్య పేదరిక మార్గదర్శకాలు మరియు ది Harris County Hospital District అర్హత పట్టిక మీద ఆధారపడి ఉంటుంది మరియు సమీక్ష కోసం సదరు పట్టిక ఇక్కడ అందుబాటులో ఉంది:

దయచేసి ఈ క్రింది పట్టిక చూడండి:

**Memorial Hermann Surgical Hospital Kingwood**
స్థూల ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక

2019 సమాఖ్య పేదరిక మార్గదర్శకాలు (FPG)
స్థూల వార్షిక లేదా నెలవారీ ఆదాయము కుటుంబ పరిమాణం బట్టి ఆర్థిక సహాయానికి అర్హత ఉంటుంది.

| | FPG యొక్క 100% | | FPG యొక్క 200% | | FPG యొక్క 400% | |
|---|---|---|---|---|---|---|
| కుటుంబ పరిమాణం | వార్షిక ఆదాయము | నెలసరి ఆదాయము | వార్షిక ఆదాయము | నెలసరి ఆదాయము | వార్షిక ఆదాయము | నెలసరి ఆదాయము |
| 1 | $12,490 | $1,041 | $24,980 | $2,082 | $49,960 | $4,163 |
| 2 | $16,910 | $1,409 | $33,820 | $2,818 | $67,640 | $5,637 |
| 3 | $21,330 | $1,778 | $42,660 | $3,555 | $85,320 | $7,110 |
| 4 | $25,750 | $2,146 | $51,500 | $4,292 | $103,000 | $8,583 |
| 5 | $30,170 | $2,514 | $60,340 | $5,028 | $120,680 | $10,057 |
| 6 | $34,590 | $2,883 | $69,180 | $5,765 | $138,360 | $11,530 |
| 7 | $39,010 | $3,251 | $78,020 | $6,502 | $156,040 | $13,003 |
| 8 | $43,430 | $3,619 | $86,860 | $7,238 | $173,720 | $14,477 |

*8 మందికంటే ఎక్కువ ఉన్న కుటుంబ యూనిట్లకు, ఫెడరల్ పావర్టీ గైడ్‌లైన్‌ను నిర్ణయించడానికి ప్రతి అదనపు వ్యక్తికి $4,420 జత చేయండి.*